## శిల్పారామంలో నృత్యప్రదర్శనలు



కళాకారుల నృత్యాలు

ఉప్పల్, ఏప్రిల్ 20: వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉప్పల్ శిల్పారామంలో శనివారం నృత్యప్రదర్శనలు చేశారు.ఈ సందర్భంగా చేపట్టిన కూచిపూడి నృత్యాలు అలరించాయి. నిహారిక, శ్రీదేవి, సాహితి, కోమల, లక్ష్మి, ప్రణవి, కాశ్వీలు సంగీత విభావరి అందించారు. అదేవిధంగా వాణి పరాకు, రంగ పూజ, వినాయకకౌతం, పుష్పాంజలి,, మూషిక వాహన, బ్రహ్మాంజలి, పలుకే బంగారమయేనా, దశావతార శబ్ధం, సింహనందిని అంశాలలో మమతా, సాయిమేఘన, రవళి, స్ఫూర్తి, తన్మయి ఆర్తి, లాస్య ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కళాకారులను హాజరైన ప్రతినిధులు సత్కరించారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం

ఘట్‌కేసర్,ఏప్రిల్20: ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో గురుకుల్ మైదానంలో శనివారం నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అబ్బసాని యాదగిరి యాదవ్,తదితరులు ప్రారంభించారు.ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి రూ.30వేలు,ద్వితీయ రూ.15వేలుగా ప్రకటించారు.

## మద్యం తాగొద్దన్నందుకు వ్యక్తి ఆత్మహత్య

కొండాపూర్, ఏప్రిల్ 20 : మద్యం తాగొద్దన్నందుకు భార్యతో గొడవ పడిన భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ భానుప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన మోరి రాజు(32), భార్య, ముగ్గురు కూతుళ్లతో కలిసి నివాసం ఉంటున్నాడు. సెక్యూరిటీ గార్డుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసైన రాజు గత కొద్దిరోజులుగా డ్యూటీకి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి మద్యం మత్తులో ఇంటికి వచ్చిన రాజుతో భార్య ప్రియాంక మద్యం తాగవద్దని గొడవ పడింది. దీంతో అర్ధరాత్రి తాను నిద్రిస్తున్న గది పైకప్పు హుక్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన ప్రియాంక పోలీసులకు సమాచారం అందించింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మల్కాజిగిరికి రేవంత్‌రెడ్డి చేసిందేమీలేదు..



మౌలాలిలో బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రజనీరెడ్డి

- కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఎన్నికల్లో ఎదురుగాలి..
- బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థికి ప్రజలు బ్రహ్మారథం
- ఎన్నికల ప్రచారంలో లక్ష్మారెడ్డి సతీమణి రజనీరెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 20: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేయాలని మల్కాజిగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజినిరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మౌలాలిలోని వెంకటేశ్వర కాలనీలో శనివారం ఆమె ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజినీరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎంపీగా ఎన్నికైన రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గానికి చేసిందేమీలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎంపీ ల్యాండ్స్ నిధులు మంజూరు చేయకపోవడంతో అభివృద్ధికి కుంటుపడిందన్నారు. ఎంపీగా ఎన్నికైన రేవంత్ రెడ్డి బస్తీల ప్రజలను ఎప్పుడైనా పట్టించుకున్నాడా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ పేదలు ఆర్థికంగా ఎందగానికి సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. దళితబంధు పథకంలో ఒక్కోక్కరికి రూ.10లక్షలతో స్వయం ఉపాధి కోసం యూనిట్లను మంజూరు చేయడంతో ఆ కుటుంబాలు ఆనందంగా జీవిస్తున్నాయని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ వృద్ధులు, వితంతవులు, ఒంటిరి మహిళలు, దివ్యాంగులను నెలనెల ఠంచన్‌గా పింఛన్ ఇస్తే ప్రస్తుతం రేవంత్‌రెడ్డి పింఛన్లు ఇవ్వక పోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను నమ్మి మోసపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆమె అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ప్రతిపక్షాలకు బుద్ధ చెప్పాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు అమీనుద్దిన్, భాగ్యనందరావు, ఉస్మాన్, సత్యనారాయణ, శైలేందర్, దినేష్, ఆది, నవాబ్, కాశీ, తోఫిక్, శ్రీను, నర్సింగ్‌రావు, సాబిర్, సంతోష్, గుప్త, సంతోష్‌నాయుడు, గణేష్, రాణి, ఉషా, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

**నాచారంలో..**

ఉప్పల్: బీఆర్‌ఎస్‌పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజనీరెడ్డి శనివారం నాచారంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్‌తో కలిసి ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు. బీఆర్‌ఎస్‌పార్టీని ఆదరించి, అత్యంత మెజార్టీని ఇచ్చేవిధంగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో మేకల ముత్యంరెడ్డి, మేడల జ్యోతి మల్లికార్జున్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మారెడ్డిని గెలిపించుకుందాం**

నేరేడ్‌మెట్: మల్కాజిగిరి బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఎంపీ అభ్యర్థి సతీమణి రజని అన్నారు. శనివారం శ్రీకాలనీలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మహిళలతో ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల సందర్భంగా ఐకమత్యంతో ఉండాలని, రానున్న ఎన్నికల్లో రాగాడిని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. మూడునెలల్లో కాంగ్రె స్ ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని, ప్రజలకు వివరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పుష్పలతా రెడ్డి, అరుంధతి, శ్రీదేవి, పద్మ, భాగ్య, రజిని, సుజాత, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



నాచారంలో కరపత్రాలు అందజేస్తూ, ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, రజినీరెడ్డి



మహిళలతో సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి సతీమణి రజని

## సహజయోగ సాధనతో అనారోగ్య సమస్యలు దూరం



సహజయోగ సాధన సమావేశానికి హజరైన వివిధ రంగాల వైద్యులు

పీర్జాదిగూడ,ఏప్రిల్20: సహజయోగా ఆవిష్కర్త మాతాజీ నిర్మలాదేవి శత జయంతి సందర్భంగా తెలంగాణ సహజ యోగా ట్రస్టు ప్రతినిధుల ఆధ్వర్యంలో శనివారం మేడిపల్లిలోని యోగా కేంద్రంలో జాతీయ సహజయోగ డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి ఆయా రంగాల్లో పనిచేసే సుమారు 100 మంది వైద్యులు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ సహజయోగ సాధన ద్వారా పొందే వైబ్రేషన్‌తో వైద్యానికి అందని అనారోగ్య సమస్యలు మానసిక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సహజయోగ అభ్యాసకులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలు.. రూ. 54.52 లక్షలు సీజ్

మూసాపేట, ఏప్రిల్ 20: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కూకట్‌పల్లి పోలీసులు, బాలానగర్ ఎస్‌ఓటీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. శనివారం కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలోని అల్లూరి కాంప్లెక్స్ వద్ద ఇటాచీ క్యాష్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ వాహనాన్ని తనిఖీ చేయగా రూ. 54.52 లక్షల నగదు లభించింది. ఇటాచీ వాహన సెక్యూరిటీ గార్డ్ మహ్మద్ ఖలీల్ (21),కస్టోడియన్ పి.నగేశ్(22)లను అదుపులోకి తీసుకుని విచారించారు. పలు ఏటీఎంలలో క్యాష్ జమచేసేందుకు వెళ్తున్నట్టు తెలిపారు. సరైన ధ్రువీకరణ పత్రాలు చూపకపోవడంతో నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు.




# ఇంజినీర్లు దేశ అభివృద్ధి ప్రదాతలు

**హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వేణుగోపాల్‌రావు**



విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాల్ రావు, చైర్మన్ నర్సింహరెడ్డి, జేఎన్‌టీయూ డైరెక్టర్ అరుణకుమారి

మేడ్చల్, ఏప్రిల్ 20 : ఇంజినీర్లు దేశ అభివృద్ధి ప్రదాతలు అని హైకోర్టు న్యాయమూరి జస్టిస్ వేణుగోపాల్ రావు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. జేఎన్‌టీయూ ఎగ్జామినేషన్ డైరెక్టర్ డాక్టర్ అరుణకుమారితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రదాతలు ఇంజినీర్లని, యువ ఇంజినీర్లు దేశానికి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఇంజినీరింగ్ వ్యవస్థ లేకపోతే ప్రపంచంలో నేడు చూస్తున్న అభివృద్ధి కన్పించేది కాదన్నారు. టెక్నాలజీ ఒక్క క్లిక్‌తో ప్రపంచాన్ని నడిపిస్తుందన్నారు. దేశ అభివృద్ధి భావి ఇంజినీర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. ఆవిష్కరణలు, కృషితో గ్రామీణ ప్రాంతాల గతిని మార్చాలన్నారు. జేఎన్‌టీయూహెచ్ ఎగ్జామినేషన్ డైరెక్టర్ డాక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ నిజమైన జీవితం పట్టభద్రులుగా కళాశాల బయటికు వచ్చిప్పుడే ప్రారంభం అవుతుందన్నారు. భావి జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను తట్టుకొని, ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. నైపుణ్యాలు, సృజనాత్మకత ఉన్న విద్యార్థులకు మార్కెట్‌లో డిమాండ్ ఉందన్నారు. విద్యార్థి దశలో సమయాన్ని వృథా చేయకుండా టెక్నికల్ ఫెస్ట్‌లు, అంతర్జాతీయ సదస్సులు తదితర అవకాశాలను వినియోగించుకొని, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. యువత ఉపాధి అవకాశాలను, సంపదను సృష్టించే దిశగా అడుగులు వేయాలని ఆమె సూచించారు. అనంతరం విజయవంతంగా ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జక్కుల నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, అశీష్ చింతకాయల, డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ లోకనాథం, డీన్‌లు డాక్టర్ వెంకట్‌రావు, డాక్టర్ రామసుబ్బారెడ్డి, డాక్టర్ శోభన్, డాక్టర్ శైలేందర్ యాదవ్, హెచ్‌వోడీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు

**బీఆర్‌ఎస్ నాయకులకు గ్రామస్తుల ధన్యవాదాలు**

మేడ్చల్ రూరల్, ఏప్రిల్ 20: ప్రజలకు కలుగుతున్న తాగు నీటి ఇబ్బందిని తొలగించేందుకు బీఆర్‌ఎస్ నాయకులు సొంత డబ్బులు వెచ్చించి సమస్యను పరిష్కరించారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ చెడిపోయి నెల రోజులుగా గ్రామ ప్రజలు తాగు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోలేకపోవడంతో గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు రిపేర్ చేయించడానికి ముందుకు వచ్చారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పద్మాజగన్‌రెడ్డి రూ. 50 వేలు, మాజీ సర్పంచ్ మాధవి శ్రీనివాస్ రూ 25 వేలు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి రూ. 25 వేలు, మాజీ వార్డు మెంబర్ సుదర్శన్‌రెడ్డి రూ 25 వేలు, నాయకుడు సింహాలు యాదవ్ రూ. 25 వేల విరాళాలు ఇచ్చి మొత్తం రూ 1.50 లక్షతో వాటర్ ప్లాంట్ రిపేర్ చేయించారు. గ్రామ ప్రజల తాగునీటి సమస్యను తొలగించాలనే ఉద్దేశ్యంతో తమ వంతు సహకారం చేశామని ఈ సందర్భంగా వారు తెలిపారు. దీంతో గ్రామస్తులు వారికి దన్యవాదాలు తెలిపారు.



గౌడవెల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్‌ను సొంత డబ్బులు వెచ్చించి మరమ్మతు చేయించిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

## ఇంటింటా ప్రచారం నిర్వహించాలి

మేడ్చల్, ఏప్రిల్ 20: బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించాలని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలకు సూచించారు. శనివారం మేడ్చల్‌లోని శ్రీనివాస కల్యాణ మండపంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం మున్సిపాలిటీ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో నాయకులు కిషన్‌రావు, పాతూరి ప్రభాకర్ రెడ్డి, పాతూరి సుధాకర్ రెడ్డి, మురళీధర్ గుప్తా, నారెడ్డి నందారెడ్డి, నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో చలివేంద్రం ప్రారంభం

ఉప్పల్, ఏప్రిల్ 20: తెలంగాణ మాజీ సైనికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నాచారం హెచ్‌ఎంటీకాలనీ బస్టాండ్ ప్రాంతంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా బాటసారులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి సంతోష్‌రెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై చర్యలు



పోలీసులు అదుపులోకి తీసుకున్న వాహనదారులు

మేడ్చల్, ఏప్రిల్ 20: నిబంధనలను అతిక్రమించిన వాహనదారులపై మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకున్నారు.శనివారం రాంగ్‌రూట్‌లో వాహనాలు నడిపి, పాదచారులకు ఇబ్బంది కల్గించిన ఐదుగురు వాహనదారులపై అదుపులోకి తీసుకున్నారు. వారికి జరిమాన విధించడంతో పాటు మాదాపూర్‌లో ట్రాఫిక్ ఇనిస్టిట్యూట్‌కు కౌన్సెలింగ్‌కు పంపారు.

**PUBLIC NOTICE**

The General Public and all concerned are hereby cautioned that my client Smt. Madhireddy Nagalaxmi, W/o. Sri M. Madhava Reddy, is the absolute owner and possessor of all that Plot No.137, admg. 200 Sq.yds., in Sy.Nos.258 & 259, situated at Lalitha Nagar, Rampally Dayara Village, Keesara Mandal, Medchal Malkajgiri District.

My client along with her husband during their travel from Rampally Dayara to Kareemguda lost the original Sale Deed Doct. No. 9704/1989 and Agreement of Sale cum GPA Doct. No. 8450/2004 pertaining to the above property and the same were not traceable inspite of best efforts. Thus, the General Public and all concerned are hereby informed that if the aforesaid documents are found, the same may kindly handed over to the undersigned.

**P. VAMSHIKRISHNA REDDY**
Advocate, Office at Plot No. 264/NP, Western Bliss, Vampuguda, Kapra, M.M. District. Ph: 8143997878

## అభివృద్ధిని గుర్తించి బీఆర్‌ఎస్‌ను గెలిపించండి

- మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి సతీమణి రజనీ



అంభీర్‌చెరువు వద్ద మార్నింగ్ వాకర్స్‌తో మాట్లాడుతున్న రాగిడి రజనీ, డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్

దుండిగల్, ఏప్రిల్ 20 : బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తించి పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి రాగిడి రజనీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని అంభీర్‌చెరువు వద్ద మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా రజనీ మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, సేవాతత్పరత కలిగిన లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. అంతకుముందు స్థానికంగా ఏర్పాటు చేసిన ఉచితవైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, కార్పొరేటర్లు బాలాజీనాయక్, జ్యోతిరెడ్డి, బీఆర్‌ఎస్ నిజాంపేట్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, మహిళా అధ్యక్షురాలు అర్పిత, నాయకులు మధుసూధన్, ముత్యాలు, మంజునాథ్, యశ్వంత్, మురళీ, సాంబశివరెడ్డి, దశరథ్, స్వామి, దివాకర్‌రెడ్డి, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

## 25 నుంచి చిన్నారులకు వేసవి శిక్షణ తరగతులు



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ గుమ్మడి జనార్దన్, తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 20 : భారతీయ కళలను నేర్చుకోవడం ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని సంకల్ప కళా నిలయం సెక్రటరీ చిగిచెర్ల కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ గుమ్మడి జనార్దన్ అన్నారు. శనివారం కేపీహెచ్‌బీ కాలనీలోని కృష్ణసింధూరి లలిత కళా నిలయంలో ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న వేసవి శిక్షణ తరగతుల వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. చిన్నారుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు తాము ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు 93971 33337/040-23053266 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాకారులు రమణ, ప్రకాశ్, శ్రీధర్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదల కుటుంబాల్లో వెలుగులు

జవహర్‌నగర్,ఏప్రిల్20:ఇందిరమ్మ రాజ్యంలో పేదల కుటుంబాల్లో వెలుగులు విరజిమ్ముతాయని, మల్కాజిగిరిగడ్డాలో... మూడు రంగుల జెండా ఎగరడం ఖాయమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్ అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి గెలవాలని కోరుతూ శనివారం జవహర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కార్పొరేషన్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

## నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి

చర్లపల్లి, ఏప్రిల్ 20: నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలు పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీఐఎల్ గ్రౌండ్‌లో శనివారం వాకర్స్‌ను ఓటు అభ్యర్థించారు.

**ఎంపీ సీటు కైవసం చేసుకోవాలి**

మల్లాపూర్, ఏప్రిల్ 20:మల్కాజిగిరి పార్లమెంట్ సీటును కైవసం చేసుకునేందుకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆమె మల్లాపూర్ డివిజన్‌లోని గుల్‌మొహర్ గార్డెన్స్ అసోసియేషన్ సభ్యులతో టిఫిన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డిపాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

## 'అనురాగ్'లో దిఎస్‌కోడ్ పుస్తకావిష్కరణ

ఘట్‌కేసర్,ఏప్రిల్20: ఘట్‌కేసర్ మండలం వెంకటాపురంలోని అనురాగ్ యూనివర్సిటీలో శనివారం దిఎస్‌కోడ్ అనే పుస్తకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం ఆగ్లభాషా విభాగం ఎల్‌టై చాప్టర్ ప్రణిత్ రెమిడి రచించిన ఈ పుస్తకాన్ని యూనివర్సిటీ సీఈవో శ్రీమతి నీలిమ ఆవిష్కరణ చేసి మొదటి ప్రతిని కార్యక్రమ ముఖ్య అతిధి ఆకెళ్ల రాఘవేంద్రకు అందజేశారు. కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ జివిఎస్ అనంత లక్ష్మి, డీన్‌స్కూల్‌ఆఫ్ ఇంజినీరింగ్ డాక్టర్ విజయ్ కుమార్,డీన్ స్టూడెంట్ డాక్టర్ మహిపతి శ్రీనివాస్ రావు,మద్ది శ్రీధర్,డాక్టర్ వీఎస్‌వీ లక్ష్మిరమణ,డాక్టర్ పీవీ లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

## సాయిబాబానగర్‌లో ఈటల రోడ్‌షో

కాప్రా, ఏప్రిల్ 20: కాప్రా డివిజన్ సాయిబాబానగర్‌లో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ శనివారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోకు ముందు ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రత్యేక వాహనంలో సాయిబాబానగర్ ప్రధాన రోడ్డులో జరిగిన రోడ్ షోకు హాజరైన ప్రజలకు ఈటల అభివాదం చేశారు. ఈటలకు ఇరువైపులా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, ఇటీవలే బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలోకి చేరిన మాజీ ఎమ్మెల్యే బేతిసుభాష్ రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌లతో పాటు వాహనంలో , స్థానిక బీజేపీ నాయకుడు వినోద్, వంశరాజ్‌మల్లేష్, ఇతర సీనియర్ నేతలు ఉన్నారు. ప్రచార వాహనానికి వెనుకముందు బీజేపీ శ్రేణులు నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.



రోడ్‌షో ప్రజలకు అభివాదం చేస్తున్న ఈటల, పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, బేతిసుభాష్‌రెడ్డి

## ఆర్ట్ గ్యాలరీలో చిత్ర ప్రదర్శనలు

కొండాపూర్, ఏప్రిల్ 20 : మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో శనివారం పలు పెయింటింగ్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిత్రకారుడు వీ లక్ష్మణ్ 'నేచర్ విత్ హ్యూమన్ ఫేస్' పేరుతో ఏర్పాటు చేసిన సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను సినీ నిర్మాత, దర్శకుడు లయన్ డాక్టర్ సాయివెంకట్, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ ప్రెసిడెంట్ ఎంవీ రమణారెడ్డి, సీనియర్ ఆర్టిస్ట్ విజయ్‌కుమార్ ప్రదర్శనను ప్రారంభించారు. ప్రదర్శనలో 27 చిత్రాలను ఆదివారం వరకు ఉం చనున్నట్లు తెలిపారు. దేశంలోని చిత్రకారులు వేసిన 41 చిత్రాలతో 'అన్ ఇంక్లూజివ్ ఆర్ట్ ఎగ్జిబిషన్' పేరుతో చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు.



**PUBLIC NOTICE**

The general public is hereby instructed that my client ANNAMRAJU RAMULU S/o. Yadaiah, R/o. H-No: 6-121, Nagaram Municipality, Keesara Mandal, Medchal-Malkajgiri District, Telangana state are entered into Agreement of Sale with M. VENKATA KONDAIAH S/o. Peddaiah, R/o. H.NO: 1-7-19/2, Kamala Nagar, ECIL Post, Hyderabad, Aadhar No: 831767013515, by virtue of Regd Sale Deed bearing no: 4024 of 2008 dated on 13th day of June, 2008 registered at SRO Keesara, Medchal-Malakjgiri Dist Residential PLOT NO: 60 part and 61 part total admeasuring 266 Sq.Yards in Survey No. 139, situated at Nagaram Village and Municipality, Keesara Mandal, Medchal-Malkajgiri District, Telangana State bounded by: North: by Plot No. 73, South-: by 30' wide road, East: by plot no. 61 Part and West: by plot no. 60 Part by paying substantial sale consideration. If any person or person's having any objections, rights, claims, interests whatsoever in respect of above said property may be pleased to contact the undersigned along with supporting and relevant documents within seven (7) days from publication of this notice. Otherwise my clients will proceed further to complete the sale transaction in his favour or his nominees, thereafter no claims will be consider.

Sd/- **V. SREEDHAR REDDY,** Advocate
Plot No: 41/B, I Floor, Chakripuram, Kushaiguda, ECIL, Hyderabad-500062. Cell No: 9391351995
Email:sreedharadvocate1@gmail.com